News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :268 | ఖమ్మం | శనివారం, అక్టోబర్ 31, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్

ప్రతి పల్లెకు సమగ్ర అభివృద్ధి

ప్రణాళిక!

- దేశంలోనే తొలిసారిగా జీపీఎస్‌ఏపీ
- ఐదేళ్ల అభివృద్ధికి కార్యాచరణ
- మూడు భాగాలుగా ప్రణాళిక
- ప్రతి గ్రామానికి ప్రత్యేక వెబ్‌సైట్
- ఇంటింటికీ వెళ్లి డేటా సేకరణ
- తప్పుడు సమాచారమిస్తే చర్యలు
- నెలవారీ సమావేశాల్లో సమీక్ష
- కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత

హైదరాబాద్

తెలంగాణలోని పల్లెలను సమగ్రంగా అభివృద్ధి చేసి, 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధనలో భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీఎస్‌ఏపీ-2026) రూపొందించేందుకు శ్రీకారం చుట్టింది. గ్రామాల ప్రస్తుత పరిస్థితులు, అవసరాలు, వనరులు, అభివృద్ధి పనుల వివరాలతో - మిగతా3లో

49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

- 2.6 శాతానికి తీవ్ర పేదరికం.. ఉపాధితో తగ్గిన పేదరికం
- సంక్షేమ పథకాలతో ఊరట.. 2028 నాటికి మరింత తగ్గుదల
- గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి.. వీడని ఆదాయ అసమానతలు

మియాపూర్ 550 ఎకరాలపై

కేసీఆర్ కన్ను!

- భూములను కాపాడేందుకు సుప్రీంకోర్టులో పోరాటం
- కేసీఆర్‌పై సీఎం తీవ్ర ఆరోపణలు
- రూ.50 వేల కోట్ల భూములకు రక్షణ
- వేలం వేసి సంక్షేమానికి నిధులు
- కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ
- హరీశ్‌రావు బంధువుపై ఆరోపణలు
- పద్మాలయ, ల్యాంకో భూముల ప్రస్తావన
- 400 ఎకరాలకు ఫెన్సింగ్
- ప్రభుత్వ భూములుగా రికార్డులు

హైదరాబాద్

మియాపూర్‌లోని 550 ఎకరాల విలువైన భూములను స్వాధీనం చేసుకునేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, ఆయన బంధువులు ప్రయత్నించారని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆరోపించారు. ఈ భూముల వ్యవహారంలో గోల్డ్‌స్టోన్ ప్రసాద రావు కీలకంగా వ్యవహరించారని, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదరరావుకు ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చారంటూ సీఎం వ్యాఖ్యానించారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన మియాపూర్ భూముల వ్యవహారంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రభుత్వ భూముల పరిరక్షణపై వివరించారు. మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కాపాడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కొందరు అధికారులను అడ్డుపెట్టుకుని భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించారని, ఈ వ్యవహారంలో - మిగతా3లో

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్లు ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు

ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం

యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ

సింగరేణి కార్మికులకు

మరో బోనస్

- ఒక్కొక్కరికి రూ.1.10 లక్షలు!
- సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.10 లక్షల చొప్పున చెల్లింపు
- నవంబర్ 5న కార్మికుల ఖాతాల్లోకి రూ. 419 కోట్లు జమ
- దసరా, దీపావళి బోనస్‌లు కలిపి ఒక్కో కార్మికుడికి రూ. 2.65 లక్షల లబ్ధి
- సుమారు 38,000 మంది కార్మికులకు ప్రయోజనం

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు మరో శుభవార్త అందించింది. ఇటీవల దసరా పండుగ సందర్భంగా భారీ బోనస్ అందుకున్న కార్మికులకు, ఇప్పుడు దీపావళి కానుకగా మరో భారీ బోనస్‌ను ప్రకటించింది. దీని కింద ఒక్కో కార్మికుడికి గరిష్ఠంగా రూ. 1,10,250 చొప్పున మొత్తం రూ. 419 కోట్లను చెల్లించనుంది. ఈ నిర్ణయంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న సుమారు 38,000 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారు. నెల రోజుల వ్యవధిలోనే సింగరేణి కార్మికులు రెండు భారీ బోనస్‌లు అందుకోనుండటం - మిగతా3లో

వేగంగా హైస్పీడ్

కారిడార్లు

- హైస్పీడ్ రైళ్ల పనులు వేగవంతం చేయాలి
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- కొత్త రైలు మార్గాలకు ప్రతిపాదనలు
- రీజినల్ రింగ్ రైలుకు విజ్ఞప్తి
- బైపాస్ లైన్లకు మంజూరు కోరుతూ
- అనంతారంలో మెగా డిపో

న్యూఢిల్లీ

తెలంగాణకు ప్రతిపాదించిన హైస్పీడ్ రైలు కారిడార్ల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. శుక్రవారం ఢిల్లీలోని రైల్ భవన్‌లో కేంద్ర మంత్రితో సమావేశమైన సీఎం రాష్ట్రానికి సంబంధించిన పలు రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. హైదరాబాద్-పుణె, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్లకు సంబంధించి కేంద్రం ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌లో - మిగతా3లో

మియాపూర్ 550 ఎకరాలపై కేసీఆర్ కన్ను!

-మొదటిపేజీ తరువాయి

సంబంధిత అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల విలువైన ఆస్తిని కాపాడగలిగామని పేర్కొన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

వేలం వేసి ప్రజా సంక్షేమానికి..

మియాపూర్ భూములను అవసరమైతే వేలం వేసి వచ్చిన నిధులను దళిత, బహుజన వర్గాల సంక్షేమానికి ఖర్చు చేస్తామని సీఎం ప్రకటించారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో భూకబ్జాలపై పోరాడినందుకు తనను జైలుకు పంపించారని గుర్తుచేశారు. భూముల విక్రయం ద్వారా వచ్చే ఆదాయాన్ని నీటిపారుదల, విద్య, వైద్య రంగాలకు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని, దీనిపై మంత్రివర్గంలో చర్చిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు చెప్పారు.

పలు ప్రాంతాల్లో భూముల పరిరక్షణ

కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి భూముల విషయంలో న్యాయపోరాటం చేసి ప్రభుత్వ భూములను రక్షించామని సీఎం తెలిపారు. గుర్రంగూడలో అటవీ భూముల ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకున్నామని, మంచిరేవులలో 143 ఎకరాల భూమిని కూడా కాపాడామని పేర్కొన్నారు. ఆ భూమిలో ప్రస్తుతం పోలీసుల పిల్లల కోసం పాఠశాల నిర్మించినట్లు వివరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు అప్పగించారని ఆరోపిస్తూ, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లో 150 ఎకరాలను అటవీ ప్రాంతంగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు.

హరీశ్‌రావు బంధువుపై ఆరోపణలు

మాజీ మంత్రి హరీశ్‌రావు మామ హనుమంతరావు భూముల ఆక్రమణకు పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

సంబంధిత భూముల సర్వేకు అధికారులు ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని, కోర్టు నుంచి స్టే తీసుకొచ్చారని విమర్శించారు. భూ ఆక్రమణలపై శాసనసభలో చర్చకు రావాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

పద్మాలయ, ల్యాంకో భూములపై ప్రశ్నలు

ఉమ్మడి రాష్ట్రంలో పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై కేసులు వేసిన కేసీఆర్, హరీశ్‌రావులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని సీఎం ప్రశ్నించారు. గతంలో కేసులు వేసిన వారితోనే ఆ తర్వాత రాజకీయంగా సన్నిహితంగా వ్యవహరించారని ఆరోపించారు. మియాపూర్ భూముల విషయంలో ఇకనైనా వివాదాలు సృష్టించడం మానుకోవాలని సూచించారు. భూ ఆక్రమణలపై చర్చించేందుకు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు.

ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో నమోదు

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101లో ఉన్న భూములను పరిశీలించారు. ఈ భూములు హెచ్ఎండీఏ అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే 400 ఎకరాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని, మిగిలిన ప్రాంతంలోనూ త్వరలో పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. సెటిల్‌మెంట్ రికార్డుల ప్రకారం ఈ భూములు ప్రభుత్వ భూములుగా నమోదై ఉన్నాయని వివరించారు. 1949లోనే జాగీర్దార్ నుంచి ప్రభుత్వానికి భూములు సంక్రమించాయని పేర్కొన్నారు. 1995లో ప్రారంభమైన వివాదం సుమారు 23 ఏళ్ల పాటు న్యాయస్థానంలో కొనసాగిందని తెలిపారు. అవసరమైన రికార్డులను కోర్టుకు సమర్పించడం వల్లే భూములను తిరిగి పొందగలిగామని చెప్పారు. సర్వే నంబర్ల పరిధిలో ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతి పల్లెకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక!

-మొదటిపేజీ తరువాయి

పాటు రాబోయే ఐదేళ్లకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించేలా మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రణాళిక రూపకల్పనలో పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారుల బాధ్యతలను నిర్దేశించింది. తప్పుడు సమాచారం ఇచ్చినా, వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచినా చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

జీపీఎస్‌ఏపీ తయారీకి మార్గదర్శకాలు

గ్రామాల స్వయం సమృద్ధి, సమగ్ర వికాసమే లక్ష్యంగా పంచాయతీరాజ్ శాఖ నిబంధనలను ఖరారు చేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పంచాయతీరాజ్ చట్టం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, తెలంగాణ రైజింగ్--2047కు అనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించనున్నారు. ఈ ప్రణాళికను మూడు విభాగాలుగా శాస్త్రీయ పద్ధతిలో సిద్ధం చేయాలని ప్రభుత్వం సూచించింది.

మూడు భాగాలుగా అభివృద్ధి ప్రణాళిక

మొదటి భాగంలో గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులు, అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను పొందుపరుస్తారు. రెండో భాగంలో రాబోయే మూడు నుంచి ఐదేళ్లలో గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను సమగ్ర దృక్పథంతో రూపొందిస్తారు. గత ఆర్థిక సంవత్సర నిధులు, ప్రస్తుత ఏడాది ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటారు. మూడో భాగంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులు, వాటి నెలవారీ లక్ష్యాలు, పురోగతిని నమోదు చేస్తారు. గ్రామ అవసరాలు, ప్రజల ప్రాధాన్యతల ఆధారంగా పనులను ఎంపిక చేస్తారు.

ప్రతి గ్రామానికి ప్రత్యేక వెబ్‌సైట్

ప్రణాళిక తయారీ కోసం పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలి. ఉపాధి స్థితి, గృహ వసతి, భూమిలేని నిరుపేద కూలీలు, బలహీన వర్గాలు, పశు



సంపద, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలి. సేకరించిన సమాచారంతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించడంతోపాటు ప్రతి నెలా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి. ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనుల పర్యవేక్షణకు డాష్‌బోర్డులను అందుబాటులోకి తీసుకురానున్నారు.

తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు

గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది అడిగిన వివరాలను తప్పనిసరిగా అందించాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చినా, వివరాలను దాటవేసినా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. నమోదయ్యే వివరాల్లో పొరపాట్లు లేకుండా చూసే బాధ్యతను మండల స్థాయి ఇంజినీరింగ్, ఉపాధి హామీ, సెర్ప్, పంచాయతీరాజ్ అధికారులకు అప్పగించింది.

సమావేశాల్లో తొలి ఎజెండాగా జీపీఎస్‌ఏపీ

గ్రామపంచాయతీ పాలకవర్గాల నెలవారీ సమావేశాల్లో జీపీఎస్‌ఏపీ పురోగతిపైనే మొదటి ఎజెండాగా చర్చించాలని ప్రభుత్వం ఆదేశించింది. సర్పంచ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు క్షేత్రస్థాయి ఉద్యోగులంతా తప్పనిసరిగా హాజరుకావాలి. కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు ప్రణాళిక అమలును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పల్లెల అభివృద్ధిని పర్యవేక్షించాలి. ఈ విధానం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపాలను అధిగమించి, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

వేగంగా హైస్పీడ్ కారిడార్లు

-మొదటిపేజీ తరువాయి

కొన్ని మార్పులను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. కేంద్రం అలైన్‌మెంట్‌ను ఆమోదించిన వెంటనే భూసేకరణ ప్రారంభిస్తామని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త రైలు మార్గాలకు మంజూరు కోరుతూ..

వికారాబాద్--కృష్ణా కొత్త రైల్వే లైన్‌కు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా టేకల్‌కోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని సిమెంట్, టెక్స్‌టైల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని వివరించారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) చుట్టూ రీజినల్ రింగ్ రైలు మార్గాన్ని అలైన్‌మెంట్ చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ రవాణా మెరుగుపడటంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

పలు బైపాస్ లైన్లకు ప్రతిపాదనలు

డోర్నకల్--గద్వాల, కల్వకుర్తి--మాచర్ల, కాచిగూడ--జగ్గయ్యపేట, పటాన్‌చెరు--ఆదిలాబాద్, బోధన్--లాతూర్, అక్కన్నపేట బైపాస్ రైల్వే లైన్లను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మహబూబాబాద్ సమీపంలో డిపో ఏర్పాటు చేయాలి

దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేయనున్న మెగా కోచింగ్, ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ సమీపంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిపో నిర్మాణానికి అవసరమైన 409.1 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు మరో బోనస్..

-మొదటిపేజీ తరువాయి

విశేషం. ఇటీవల దసరా బోనస్‌గా ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.54 లక్షల వరకు చెల్లించారు. ఇప్పుడు ప్రకటించిన దీపావళి బోనస్‌తో కలిపి, కేవలం రెండు పండుగలకు ఒక్కో కార్మికుడు సగటున/గరిష్ఠంగా రూ. 2.65 లక్షల వరకు ప్రయోజనం పొందనున్నారు. ఈ రెండు బోనస్‌ల కోసం సింగరేణి సంస్థ మొత్తంగా

రూ. 1,020 కోట్లకు పైగా వెచ్చిస్తోంది. ఇది కార్మికుల పట్ల యాజమాన్యం నిబద్ధతను తెలియజేస్తోంది.

ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బోనస్ మొత్తాన్ని నవంబర్ 5వ తేదీన నేరుగా అర్హులైన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి సంబంధిత విభాగాలను ఆదేశించారు. ఈ బోనస్ నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (బీజబౌ) పరిధిలోని కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, అధికారులకు ఇది వర్తించదని యాజమాన్యం స్పష్టం చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల్లో కనీసం 190 రోజులు, ఓపెన్‌కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ విభాగాల్లో 240 రోజులు పనిచేసిన వారికి పూర్తి బోనస్ లభిస్తుంది. కనీసం 30 రోజులు పనిచేసిన వారికి, వారు పనిచేసిన దినాల నిష్పత్తి ప్రకారం బోనస్ చెల్లిస్తారు. ఒకదాని తర్వాత ఒకటిగా రెండు భారీ బోనస్‌లు ప్రకటించడంతో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వారిలో పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.

కమలంలో రాజకీయ కదలికలు

హైదరాబాద్ : తెలంగాణ బీజేపీలో ఒక్కసారిగా రాజకీయ కదలికలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహా కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌లతో సమావేశం కానున్నారన్న సమాచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇంతకీ తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది? అధిష్టానం ఏదైనా కొత్త వ్యూహానికి పదును పెడుతోందా? రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు ఈ సమావేశం వేదిక కానుందా?ఒక రాష్ట్రానికి చెందిన కీలక నేతలను పార్టీ అధిష్టానం అత్యవసరంగా ఢిల్లీకి పిలవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటాల వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఈ సమావేశంపై ఆసక్తి మరింత పెరుగుతుంది.బండి సంజయ్‌కు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు ఉండటంతోపాటు తెలంగాణ రాజకీయాల్లోనూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్వీ సుభాష్ వంటి పార్టీ ప్రతినిధులు కూడా ఈ చర్చల్లో పాల్గొనడం ద్వారా రాజకీయ అంశాలతోపాటు పార్టీ కార్యక్రమాలపై సమన్వయం జరిగే అవకాశం ఉంది.అయితే ఈ భేటీ వెనుక నిర్దిష్టంగా ఏ నిర్ణయం ఉందనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే వరకు అంచనాలను వాస్తవాలుగా పరిగణించలేం. అయినప్పటికీ, రాష్ట్ర నేతలతో జాతీయ నాయకత్వం చర్చలు జరపడం ద్వారా తెలంగాణపై పార్టీ దృష్టి ఎలా ఉందో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది.తెలంగాణలో బీజేపీ తన రాజకీయ విస్తరణ కోసం కేవలం రాష్ట్రస్థాయి సమావేశాలకే పరిమితం కాకుండా, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు గతంలో వెలువడిన నివేదికలు సూచిస్తున్నాయి. బూత్ కమిటీల బలోపేతం, జిల్లాల్లో పార్టీ కార్యకలాపాల విస్తరణ, స్థానిక నాయకులతో సమన్వయం వంటి అంశాలకు జాతీయ నాయకత్వం ప్రాధాన్యం ఇస్తోంది.ఈ వ్యూహం వెనుక ప్రధాన ఉద్దేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయడంగా కనిపిస్తోంది. అయితే సంస్థాగతంగా పార్టీని విస్తరించడం ఒక అంశమైతే, ఆ బలాన్ని ఓట్ల రూపంలోకి మార్చుకోవడం మరో అంశం. అందుకు స్థానిక సమస్యలపై నిరంతరం స్పందించడం, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడం కీలకం కానుంది.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్‌ను కూడా రాజకీయంగా ఎదుర్కోవాలన్న వ్యూహంపై బీజేపీ నాయకత్వం గతంలో చర్చించినట్లు వార్తలు వచ్చాయి. రెండు పార్టీలపై విమర్శలు చేయడంతోపాటు, ప్రజా సమస్యలను తమ రాజకీయ కార్యాచరణలో భాగం చేసుకోవాలని రాష్ట్ర నాయకత్వానికి సూచించినట్లు నివేదికలు వెల్లడించాయి.విద్యార్థుల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ఉద్యోగుల డిమాండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై బీజేపీ ఎలాంటి కార్యాచరణ రూపొందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. నిరసనలు ప్రకటించడం ఒక్కటే సరిపోదు. ఆయా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంతోపాటు, వాటికి పరిష్కారాలు చూపించే ప్రయత్నం కూడా పార్టీకి అవసరం.తెలంగాణ బీజేపీకి మరో ముఖ్యమైన అంశం అంతర్గత సమన్వయం. రాష్ట్రంలో పార్టీని విస్తరించాలంటే కీలక నాయకులంతా ఒకే దిశలో పనిచేయాల్సి ఉంటుంది. నాయకుల మధ్య విభేదాలు, వేర్వేరు వర్గాలుగా పనిచేస్తున్నారనే ప్రచారం పార్టీ కార్యకర్తల్లో గందరగోళానికి దారితీయవచ్చని గతంలో వచ్చిన నివేదికలు పేర్కొన్నాయి.ఈ నేపథ్యంలో బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి నేతలతో ఢిల్లీలో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రాష్ట్రంలోని వివిధ నాయకుల అభిప్రాయాలను సమన్వయం చేయడం, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించడం, పార్టీ కార్యక్రమాలకు ఒకే కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సమావేశంలో అంతర్గత విభేదాలపై చర్చ జరుగుతుందా, కొత్త బాధ్యతలు అప్పగిస్తారా అన్నది అధికారిక సమాచారం వెలువడితేనే స్పష్టమవుతుంది.తెలంగాణలో బీజేపీ తన రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచుకోవాలంటే జాతీయ నాయకత్వం నుంచి వచ్చే ఆదేశాలతోపాటు రాష్ట్ర ప్రజల సమస్యలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది. స్థానిక ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నిర్మాణం, ప్రజా ఉద్యమాలు, నాయకుల మధ్య సమన్వయం.. ఈ నాలుగు అంశాలు పార్టీ భవిష్యత్ రాజకీయ ప్రణాళికలో కీలకంగా మారే అవకాశం ఉంది.అందుకే ఇప్పుడు అందరి దృష్టి ఢిల్లీ సమావేశంపై ఉంది. ఈ భేటీ సాధారణ సమీక్షకే పరిమితమవుతుందా? లేక తెలంగాణ బీజేపీ రాజకీయ కార్యాచరణలో కొత్త మార్పులకు నాంది పలుకుతుందా? అనేది సమావేశం అనంతరం వెలువడే ప్రకటనలు, ఆ తర్వాత రాష్ట్రంలో పార్టీ చేపట్టే కార్యక్రమాలను బట్టి అర్థమవుతుంది.మొత్తానికి తెలంగాణ బీజేపీలో ఏదో జరుగుతోందన్న ఆసక్తి వెనుక ప్రధాన ప్రశ్న ఒక్కటే ? అధిష్టానం రూపొందించే వ్యూహాన్ని రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలు చేస్తుంది? దానికి సమాధానం ఢిల్లీ భేటీ తర్వాత పార్టీ తీసుకునే నిర్ణయాల్లోనే కనిపించనుంది.

రేషన్ బియ్యం స్కామ్ గుట్టురట్టు..
రీసైక్లింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో విక్రయం

హైదరాబాద్ : హైదరాబాద్ పరిధిలో దర్జాగా సాగుతున్న భారీ రేషన్ బియ్యం మాఫియా అక్రమాలను సివిల్ సప్లైస్, విజిలెన్స్ చెక్ పెట్టాయి. పేదలకు ప్రభుత్వం అతి తక్కువ ధరకు లేదా ఉచితంగా సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని దళారులు అక్రమ మార్గాల్లో సేకరించి, వాటిని రీ-సైక్లింగ్ చేసి మార్కెట్లో విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సివిల్ సప్లైస్, విజిలెన్స్ అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. కర్మన్ ఘాట్ పరిసరాల్లోని ప్రముఖ రైస్ డిపోలు, గోదాములపై ఉన్నతాధికారులు దాడులు చేశారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన రేషన్ బియ్యం సంచులు, కల్తీ ప్రాసెసింగ్ యంత్రాలను అధికారులు సీజ్ చేశారు. రేషన్ లబ్ధిదారుల నుంచి లేదా రేషన్ డీలర్ల నుంచి అతి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని మాఫియా ఏజెంట్లు సేకరిస్తారు. ఇలా సేకరించిన లావు బియ్యాన్ని రైస్ మిల్లులు, డిపోల్లో ప్రత్యేక యంత్రాల ద్వారా పాలిష్ పట్టిస్తారు. దీనివల్ల బియ్యం తెల్లగా, సన్న బియ్యం మాదిరిగా కనిపిస్తాయి. రీ సైకిల్ చేసిన ఈ బియ్యాన్ని ప్రముఖ, పేరుగాంచిన బ్రాండెడ్ కంపెనీల కవర్లు, డూప్లికేట్ బ్యాగుల్లో ప్యాక్ చేస్తారు. మార్కెట్లో ఈ కల్తీ బియ్యాన్ని కిలో రూ. 80 నుంచి రూ. 100 వరకు విక్రయిస్తూ వినియోగదారులను దారుణంగా మోసం చేస్తున్నారు.రేషన్ బియ్యాన్ని పదే పదే పాలిష్ చేయడం ద్వారా వాటిలో ఉండాల్సిన పోషకాలు కోల్పోతాయి. ప్రాసెసింగ్ సమయంలో వాడే రసాయనాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రేషన్ అక్రమ తరలింపునకు సహకరిస్తున్న డీలర్లు, మిల్లుల యజమానులు, దళారులపై పి.డి. యాక్ట్ కింద కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు జరగకుండా బయోమెట్రిక్ ట్రాకింగ్, జీపీఎస్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ తెలిపింది.

ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- ఇప్పటికే రూ.100 కోట్లతో పలు అభివృద్ధి పనులు
- ఇంకా మౌలిక సదుపాయాలకు మరో రూ.100 కోట్లను కేటాయించేందుకు కృషి
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- సింగరేణి కాలనీలో సిసి రోడ్లు, కోట నారాయణపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

సికే న్యూస్ ప్రతినిధి ఏదులాపురం: పాలేరు నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు సింగరేణి కాలనీలో రూ. 4.96 కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, 8వ వార్డు లోని కోట నారాయణపురం నుంచి కోదాడ రోడ్డును కలుపుతూ నిర్మించే ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర.టిఎస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత లతో కలిసి మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 100 కోట్లకు పైగా కేటాయించామని, ఇంకా మౌలిక సదుపాయాల కోసం రూ.100 కోట్లను కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు.అర్హులైన పేదల కోసం నాలుగో విడత కూడా ఇందిరమ్మ ఇళ్లిస్తాం

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఒక్కో ఇంటికి రూ. 5లక్షలు కేటాయిస్తున్నామని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ. 40 వేల కోట్లను కేటాయించామని అన్నారు. హైదరాబాద్ లోని పేదల కోసం వారు పనిచేస్తున్న ప్రాంతంలోనే లక్ష ఇళ్లను కేటాయిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇంకా అర్హులైన పేదలు ఉంటే.. మూడు, నాలుగో విడతల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అభయమిచ్చారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాల్లో రాజకీయాలకతీతంగా అర్హులకు ప్రాధాన్యమిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో.. ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ బానోత్ కిషోర్ నాయక్, పలువురు కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

చిన్నంబావిని కరువు మండలంగా ప్రకటించాలి

- రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా
- అధికారులకు వినతిపత్రం అందజేసిన వివిధ గ్రామాల సర్పంచులు

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనరల్ బాడీ మీటింగ్ లో అన్ని గ్రామాల సర్పంచులు డీఎల్పీఓ రఘునాథ్ రెడ్డికి, ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మండలం లోని రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలి మండలంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చిన్నంబావిని కరువు మండలంగా ప్రకటించేందుకు అధికారులు చొరవ చూపాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రాన్ని ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వివిధ గ్రామాల సర్పంచులు. ఈ కార్యక్రమంలో గూడెం సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, చిన్నమారూర్ సర్పంచ్ మద్దూరి శంకర్, కాలూరు సర్పంచ్ పెబ్బేటి లీలావతి మహేశ్వర్ రెడ్డి, కొప్పునూరు సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, బెక్కెం సర్పంచ్ కమలాబాయి కమల్ సింగ్, చిన్నంబావి సర్పంచ్ పసుపుల దివ్యశ్రీ రంజిత్ కుమార్, పెద్దదగడ సర్పంచ్ ఉడుతల భాస్కర్, చిన్నదగడ సర్పంచ్ గంగాధర్ యాదవ్, పెద్దమారూర్ సర్పంచ్ జయమ్మ లక్ష్మయ్య, మియాపూర్ సర్పంచ్ ఓడే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారుల గైర్హాజరు

- గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారంపై పలు ప్రశ్నలు
- మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ రఘునాథ్ రెడ్డి
- మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్

సికె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాల్సిన సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు సర్పంచులు, గైర్హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు లేవ నెత్తే సమస్యలకు సమాధానాలు ఇవ్వాల్సిన అధికారులే సమావేశానికి రాకపోవడంతో సమీక్ష లక్ష్యం ప్రశ్నా ర్థకంగా మారింది. పలు గ్రామాల సర్పంచులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై పరిష్కారం చేయాలని అధికారులను ఈ సమావేశంలో ప్రశ్నించారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమా వేశంలో ఈ పరిస్థితి కనిపించింది. మండల ప్రత్యేక అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు.

పలు శాఖల అధికారులు సర్పంచులు గైర్హాజరు

వ్యవసాయ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, విద్య, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, విద్యుత్, మిషన్ భగీరథ, నీటిపారుదల, ఐకేపీ, ఉపాధి హామీ, ఆర్ అండ్ బి, గృహ నిర్మాణ శాఖల అధికారులు ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఆర్టీసీ, అటవీ, ఎక్సైజ్, మత్స్య, రెవెన్యూ, పోలీస్, శాఖల అధికారులు హాజరు కాలేదు. వివిధ శాఖల పరిధిలోని సమస్యలు, పెండింగ్ పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమాచారం అందించాల్సిన అధికారులు గైర్హాజరు కావడం చర్చనీయాంశం అయింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- బోథ్ నియోజకవర్గ కార్యకర్తలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిశానిర్దేశం

సికె.న్యూస్.బోథ్తలమడుగు మండల కేంద్రంలో ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించి, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నవంబర్ 1వ తేదీన జరిగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పర్యటనను విజయవంతం చేయాలని ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో నియోజకవర్గ కార్యకర్తలతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. కేటీఆర్ గారి పర్యటనతో ఆదిలాబాద్ జిల్లా గులాబీ మయం కావాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. గ్రామ గ్రామాల నుంచి ప్రతీ ఒక్కరూ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం -- ఆడే గజేందర్

సికె.న్యూస్. నేరడిగొండ నేరడిగొండ : మండలంలోని వడూర్ గ్రామంలో లబ్ధిదారులు గౌసియా బేగం గారి ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన గౌసియా బేగం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాలకు కేవలం నివాసం మాత్రమే కాదని, ఆత్మగౌరవానికి, భరోసాకు ప్రతీక అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్,ఉప సర్పంచ్ మమత చంద్రశేఖర్,సీనియర్ నాయకులు బుక రాములు,నాయుడు రవి, కుంట శంకర్, కార్తీక్, ఆసిఫ్,కళ్ళెం రామకృష్ణ,ఇక్బాల్, తెడ్డు అశోక్,ఇబ్రహీం,రాహిల్ మాలిక్, ప్రవీణ్,అఖిల్, గంధం నవీన్,అశోక్, షకీల్,మినహాజ్,షేక్ రాహిల్ తదితరులు ఉన్నారు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

పొన్న గ్రామానికి ఏది కావాలన్న ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా - ఎమ్మెల్యే

రైతుల పట్ల బీఆర్ఎస్ కి ఉన్న ప్రేమ ఎవరికి రాదు

రైతుల కోసం 1వ తేదీన కేటీఆర్ తలమడుగు పర్యటన

సికె.న్యూస్. ఇచ్చోడా

సిరికొండ మండలంలోని పొన్న గ్రామంలో రూ. 1 కోటి 17 లక్షలతో వ్యయంతో అభివృద్ధి పనులకు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రూ. 10 లక్షలతో మహిళ సంఘ భవనం, రూ. 12 లక్షలతో అంగన్ వాడి భవనం ప్రారంభోత్సవం, రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, రూ. 5 లక్షల సీసీ రోడ్డు, రూ. 40 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేసి రూ. 30 లక్షలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. విడతల వారిగా గ్రామాల దశ దిశ మారుస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇటీవలే ఇదే పొన్న గ్రామానికి చెందిన రైతు పాండురంగ్ మరణిస్తే బీఆర్ఎస్ పార్టీ తరపున వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు వచ్చి రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం అందించిన ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిన న్యాయస్థానం

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

శిక్ష విధించిన సీనియర్ సివిల్ మరియు సషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి

సమర్థవంతమైన దర్యాప్తు, పకడ్బందీగా సాక్ష్యాధారాల సమర్పణతో నేరస్తుడికి శిక్ష

ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

ఉట్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వరకట్న వేధింపుల కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ గౌరవ సీనియర్ సివిల్ మరియు సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు.

కేసు వివరాలు:

ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన జస్త్ర. సంతోష్ పై బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉట్నూరు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 39/2020, స్థూజ సెక్షన్ 498(ఎ), వరకట్న నిషేధ చట్టం సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఉట్నూరు ఎస్ఐ పి. సుబ్బారావు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా నిందితుడిపై నేరం రుజువు అయ్యేలా కోర్టులో అవసరమైన సాక్ష్యాధారాలను పకడ్బందీగా ప్రవేశపెట్టడంలో ఉట్నూరు సీఐ ఎం. ప్రసాద్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (అడిషనల్ పీపీ) షాహీన్ సుల్తానా కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా కేసు విచారణను నిరంతరం పర్యవేక్షిస్తూ నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన లైజన్ ఆఫీసర్ హెచ్‌సీ టి. రవీందర్ సింగ్, సీడీఓ సీహెచ్. నరేందర్‌ల సేవలను పోలీస్ అధికారులు అభినందించారు. నేరం చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా ప్రతి కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, పకడ్బందీ సాక్ష్యాధారాల సమర్పణకు పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని నేరస్థునికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

కులం పేరుతో దూషిస్తే జైలే,

- కులాంతర వివాహం చేసుకుంటే రూ.50,000 ప్రభుత్వ సహాయం,
- గొల్లపల్లిలో సివిల్ రైట్స్ అవగాహన సదస్సు,

అక్టోబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం నాడు జరిగిన సివిల్ రైట్స్ అవగాహన సదస్సులో పౌర హక్కుల నాయకులు ప్రజలకు రెండు కీలక విషయాలను వివరించారు.

కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు:

ఎవరైనా కులం పేరు పెట్టి దూషించినా, అవమానించినా, బెదిరించినా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు తమ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.

కులాంతర వివాహానికి రూ.50,000 ప్రోత్సాహకం:

కుల నిర్మూలన కోసం ప్రభుత్వం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం నుండి రూ.50,000 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనికి కావలసిన పత్రాలు, దరఖాస్తు విధానం గురించి అవగాహన కల్పించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఎలాంటి వివక్షకైనా భయపడకుండా పోరాడాలని పిలుపునిచ్చారు.ఎవరైనా కులం పేరుతో దూషించిన గుడిలోకి రానివ్వకున్న అడ్డుపడిన, ఎస్సీ ఎస్టీ అట్రాస్టిట్ కేసు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై 2 శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్సీ వార్డెన్ రమేష్ గ్రామ సర్పంచ్ సబితా జనార్ధన్, ఉప సర్పంచ్ గిరి బాబు, చేగుంట జిపిఓ గోపాల్, కానిస్టేబుల్ మహేష్, వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్షతగాత్రులను కాపాడిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- బజార్ హత్నూర్ మోడల్ స్కూల్ రోడ్డు వద్ద ఆటో బోల్తా
- తన వ్యక్తిగత సహాయకులు, బీఆర్ఎస్ నాయకులతో ఆటో లేపి క్షతగాత్రులను కాపాడి

సికె.న్యూస్. బజారత్నూర్:ఇచ్చొడ నుంచి బజార్ హత్నూర్ కు వెళ్తున్న ఆటో అకస్మాత్తుగా మోడల్ స్కూల్ వద్ద బోల్తా పడటంతో అటుగా వెళ్తు గమనించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఉదారతను చాటుకున్నారు. తక్షణమే తన వ్యక్తిగత సహాయకులు, మరియు బీఆర్ఎస్ నాయకుల సహాయంతో ఆటోలో ఇరుక్కుపోయిన డ్రైవర్ మరియు ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఆటోను లేపి పక్కకు జరిపి అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేసి ఉదారతను చాటుకున్నారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గారికి ప్రయాణికులు, డ్రైవర్ కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారు.

మూడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దళారులను నమ్మి మోసపోవద్దు -- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

సీకే న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు: అక్టోబర్ 30.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు, ఎదులగూడెం, మాందాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఏ గ్రేడ్ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మార్కెట్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్కా జంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు జానకిరాములు, దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, ఉలిపే మల్లేశం, ఏర్పుల వెంకటేశం, రసూల్, పులిపుల రాములు, ఎం. మల్లేశం, ఎం. లింగయ్య, ఉక్కుర్తి స్వామి, చలిగంజి బిక్షపతి, మాస్కు నరసింహ పాల్గొన్నారు. మాందాపురం కార్యక్రమంలో ఏపీఎం అంజయ్య, డీపీఎం వెంకటేశం, సీసీ బాబు, తిరుపతమ్మ, సర్పంచ్ దంతూరి అందాలు అంజయ్య, ఉపసర్పంచ్ కే. రాములు, సోలిపురం వెంకటరెడ్డి, నవీన్, సోలిపురం సాగర్ రెడ్డి, వినోద, సంతోష, కావ్య, లలిత, వడ్డెబోయిన సంతోష్, పీఏసీఎస్ సీఈవో ముత్యాలు, సాయికుమార్, మాదాని బాలశౌరి, బుగ్గ రాములు, శ్యామల యాదమ్మతో పాటు రైతులు, గ్రామ నాయకులు, మార్కెట్, నాబార్డు, మండల అధికారులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు బీఆర్ఎస్ పార్టీ ఉచిత ఆన్‌లైన్ కేంద్రం ప్రారంభం

- యువత, పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత సేవలు

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి మహబూబ్‌నగర్--హైదరాబాద్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో చిన్నంబావి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన ఉచిత ఆన్‌లైన్ ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రారంభించారు. పట్టభద్రుల ఓటు నమోదు కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఉచిత సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉచిత సేవలు చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పట్టభద్రులు ఓటు నమోదు కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే తహసిల్దార్ కార్యాలయం పక్కన ఆన్‌లైన్ సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, అయ్యవారిపల్లి సర్పంచ్ పద్మావతి శివశేఖర్, కాలూరు సర్పంచ్ పెద్దిటి లీలావతి మహేశ్వర్ రెడ్డి, చిన్నంబావి సర్పంచ్ పసుపుల దివ్యశ్రీ రంజిత్ కుమార్, చిన్నమారూరు సర్పంచ్ మద్దూరి శంకర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, స్వామి యాదవ్, రామచందర్ జేసీబీ, దేగ శేఖర్ యాదవ్, ఉలుపాల మహేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ బిచ్చన్న, కోఆప్షన్ సభ్యుడు కాజా, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, వై. స్వామి, కాకునూరు వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బినూతన గృహప్రవేశానికి ఒ వివాహ వేడుకకు హాజరైన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం వాయిలకుంట తాండ లోని మాజీ ఉప సర్పంచు రమేష్ నాయక్ గారి నూతన గృహప్రవేశానికి హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు..... అనంతరం, బాసు శ్యామల ని ఇంటి యజమాని శాలువతో ఘనంగా సత్కరించారు.... అదే విధంగా,గట్టు మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు....ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్ నాయక్, ఎస్.రాము నాయుడు,కంగారు తిమ్మప్ప,జయరాముడు,రాము, రామాంజనేయులు,నరసింహులు నాయక్,శంకర్,మహేష్, కృష్ణ, మహేందర్, నరేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న శ్రీ బి.యస్.కేశవ్ మరియు కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు పాగుంట వెంకటాపురంలో నవీన్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకల్లో శ్రీ బి.యస్.కేశవ్,కౌన్సిలర్లు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ?ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన నవీన్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు.కార్యక్రమంలో:-మున్సిపల్ కౌన్సిలర్ గువ్వల గోపాల్. .జగదీష్,టి నరసింహ (నంపూర్ల) మోహన్ యాదవ్. బి. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకులు. బి.కోటేష్. చిత్తారి కిరణ్.కమ్మరి రాము. క్రాంతి. దాదవాయి నరసింహ. అనిల్. తదితరులు పాల్గొన్నారు

నామకరణోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :గద్వాల పట్టణం అనంత ఫంక్షన్ హాల్ లో గీత -- సాయిచంద్ దంపతుల చిన్నారి పాప నామకరణోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కరాటే సత్యం మాజీ కౌన్సిలర్ తుమ్మల వెంకటమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంట భాస్కర్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

నూతన గృహప్రవేశం కు హాజరైన ఎమ్మెల్యే..

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీనివాస కాలనీ నందు రిటైర్డ్ హెడ్మాస్టర్ కృష్ణయ్య సార్ నూతన గృహప్రవేశం కు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరైన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, నాయకులు శ్రీరాములు, ధర్మ నాయుడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండలని తక్షణమే కరువు మండలం గా ప్రకటించాలి

మాజీ జెడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి

సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి : చిన్నంబావి మండల పరిధిలోని వేలాది ఎకరాల పంట సాగు నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోయినాయి. రెక్కలు ముక్కలుగా చేసుకుని అందిన కాడ అప్పులు తెచ్చి పంట మధ్య దశలో సాగుకు నీళ్లు లేక నిట్ట నిలువునా ఎండిపోయిన సందర్భాన్ని చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న నాయకులకు కనిపించడం లేదా చిన్నంబావి మండలంలో శ్రీశైలం నీటి మునకలో సర్వస్వం కోల్పోయిన గ్రామాల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. తమ ఆస్తులు కోల్పోయిన కౌలు రూపంలో సాగు చేస్తూ అప్పులు తెచ్చి పెట్టెల పుస్తెలు తాకట్టు పెట్టి పంట సాగు చేస్తే వారికి చేతికి వచ్చే టైం లో సాగునీరు లేక ఒక్కొక్క రైతు లక్షలాది రూపాయల నష్టపోయి అప్పుల ఊబిలో ఇరుక్కొని ఎవరికి ఏమి చెప్పాలో ఏమి చేయాలో దిక్కు తెలియక, దిక్కులు పిక్కటిల్లేల రోధిస్తున్నారు. కాలము కరుణించక పక్కనే కృష్ణమ్మ ప్రవహిస్తున్న కనీసము చెక్ డ్యామ్ లు, ఆనకట్టలు నిర్మించలేని పరిస్థితులు ఉన్నందుకాలం విపత్తులు ఎదుర్కొనలేక రైతాంగానికి శాశ్వత పరిష్కారం చూపలేని పాలకులు ఉన్నంతవరకు పీడిత తాడిత రైతాంగము మోసపోతూనే ఉంటారని ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ విమర్శించారు. కనీసము జూరాల చివరి ఆయకట్టున నిట్ట నిలువునా వేలాది ఎకరాలను ఎండిపోయిన కరువు మండలం ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ నిలదీశారు. తక్షణమే సంబంధిత అధికారులు పాలకవర్గం స్పందించి ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి దానితోపాటు కరువు మండలం ప్రకటించి యుద్ధ ప్రతిపాదికన చిన్నంబావి మండల రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది అని సందర్భంగా మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా మానవత్వంతో అఖిలపక్ష పార్టీల సారధ్యంలో చిన్నంబావి మండల రైతాంగాన్ని ఆదుకొనుటకై ప్రభుత్వ మెడలు వంచి మండల ప్రజలు రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉన్నది అని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

కులం పేరుతో దూషిస్తే జైలే,

- కులాంతర వివాహం చేసుకుంటే రూ.50,000 ప్రభుత్వ సహాయం,
- గొల్లపల్లిలో సివిల్ రైట్స్ అవగాహన సదస్సు.

అక్టోబర్ 30 (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట మండలం గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం నాడు జరిగిన సివిల్ రైట్స్ అవగాహన సదస్సులో పౌర హక్కుల నాయకులు ప్రజలకు రెండు కీలక విషయాలను వివరించారు.కులం పేరుతో దూషిస్తే కఠిన చర్యలు:

ఎవరైనా కులం పేరు పెట్టి దూషించినా, అవమానించినా, బెదిరించినా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు తమ సంస్థ అండగా ఉంటుందని తెలిపారు.కులాంతర వివాహానికి రూ. 50,000 ప్రోత్సాహకం:

కుల నిర్మూలన కోసం ప్రభుత్వం కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం నుండి రూ.50,000 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనికి కావలసిన పత్రాలు, దరఖాస్తు విధానం గురించి అవగాహన కల్పించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఎలాంటి వివక్షకైనా భయపడకుండా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎవరైనా కులం పేరుతో దూషించిన గుడిలోకి రానివ్వకున్నా అడ్డుపడిన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు,

ఈ కార్యక్రమంలో ఎస్సై 2 శ్రీనివాస్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్సీ వార్డెన్ రమేష్ గ్రామ సర్పంచ్ సబితా జనార్దన్, ఉప సర్పంచ్ గిరి బాబు, చేగుంట జిపిఓ గోపాల్, కానిస్టేబుల్ మహేష్, వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి....

- ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన....
- ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి, సొసైటీ ఆఫ్టెల్ మాజీ చైర్మన్ డా. ఆంజనేయ గౌడ్ మాజీ జడ్పీటీసీ, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు శ్యామల హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో శ్రీ అంజా భవాని దేవస్థాన కమిటీ హాల్లో మహబూబ్ నగర్- హైదరాబాద్ -రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహించిన మండల స్థాయి పార్టీ శ్రేణుల సమావేశానికి హాజరై, పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ,దిశా నిర్దేశం చేశారు....

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకమైనవని అన్నారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ను ఓటరుగా నమోదయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరిని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా అవగాహన కల్పించాలని ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీ శ్రేణులు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు.... పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేందుకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఉచిత ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు..... ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు అమూల్యమైనదేనని,బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రాడ్యుయేట్స్ ను కలిసి ఓటు నమోదు చేయించాలని సూచించారు....

ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు...

దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త,విజన్ గ్రూప్ అధినేత,సినీ నిర్మాత నాగం తిరుపతిరెడ్డి మాతృమూర్తి నాగం సుభద్రమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై,వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు....

వీరి వెంట,బీచుపల్లి,వెంకటేష్ నాయుడు,నాగరాజు, మోహేష్ మరోజు,రాముడు,శేఖర్,వీరేష్, భాస్కర్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

నూతన గృహప్రవేశం కు హాజరైన ఎమ్మెల్యే సతీమణి , తనయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం పాగుంట గ్రామంలో యువ నాయకులు నవీన్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకలు లిఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి లి హాజరయ్యారు. హార్థిక శుభాకాంక్షలు తెలిపి, కనుక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఆలయం డైరెక్టర్ రాధామ్మ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దళారులను నమ్మి మోసపోవద్దు -- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

సీకే న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు: అక్టోబర్ 30.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు, ఎదులగూడెం, మాందాపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఏ గ్రేడ్ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని, ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని మార్కెట్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ వెంకట పాపిరెడ్డి పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్కా జంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు జానకిరాములు, దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, ఉలిపే మల్లేశం, ఏర్పుల వెంకటేశం, రసూల్, పులిపుల రాములు, ఎం. మల్లేశం, ఎం. లింగయ్య, ఉక్కుర్తి స్వామి, చలిగంజి బిక్షపతి, మాస్కు నరసింహా పాల్గొన్నారు. మాందాపురం మార్కెట్లో ఏపీఎం అంజయ్య, డీపీఎం వెంకటేశం, సీసీ బాబు, తిరుపతమ్మ, సర్పంచ్ దంతూరి అండాలు అంజయ్య, ఉపసర్పంచ్ కే. రాములు, సోలిపురం వెంకటరెడ్డి, నవీన్, సోలిపురం సాగర్ రెడ్డి, వినోద, సంతోష, కావ్య, లలిత, వడ్డెబోయిన సంతోష్, పీఏసీఎస్ సీఈవో ముత్యాలు, సాయికుమార్, మాదాని బాలశౌరి, బుగ్గ రాములు, శ్యామల యాదమ్మతో పాటు రైతులు, గ్రామ నాయకులు, మార్కెట్, నాబార్డు, మండల అధికారులు పిఎసిఎస్ డైరెక్టర్లు మచ్చగిరిగుట్ట ధర్మకర్తలు మాజీ డైరెక్టర్లు మాజీ ధర్మకర్తలు అరూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

వలిగొండలో నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

సీకే న్యూస్ -- వలిగొండ, అక్టోబర్ 30:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ పురోగతిని సంబంధిత నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునే విధానాన్ని పరిశీలించారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కు పొందేందుకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.
పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు తెలిపారు. ప్రతి పట్టభద్రుడు ప్రజాస్వామ్యంలో తన ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి

- గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలి
- నేరాల నియంత్రణకు పటిష్టమైన గస్తీ నిర్వహించాలి
- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- సిబ్బందికి విధులలో క్రమశిక్షణ, నిజాయితీ తప్పనిసరి.
- పెండింగ్ కేసుల దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలి
- వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ శుక్రవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, వివిధ కేసుల ఫైళ్లు, పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ వాహనాల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా వంటి కార్యకలాపాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పటిష్టమైన గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సేవించే యువతను గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తూ వారిని సాధారణ జీవనంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనలో విశేషంగా కృషి చేసే పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో గౌరవంగా, సౌమ్యంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరికీ సమానంగా విధులు కేటాయించేలా పర్యవేక్షించాలని, ప్రతి వారం పరేడ్ నిర్వహిస్తూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలని తెలిపారు. కేసుల దర్యాప్తు పూర్తి చేసి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేసి నేరస్తులకు కోర్టులో శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు నిందితులు విచారణకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా పర్యవేక్షించాలని, కోర్టుకు హాజరుకాని వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పోలీస్ స్టేషన్‌లోని ప్రతి రికార్డు, కేసు ఫైల్‌ను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖకు ఉన్న కీర్తి ప్రతిష్టలు ఏమాత్రం తగ్గకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. సిబ్బంది వృతిల పట్ల నిజాయితీ తో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, సంజయ్, హారూన్ అలీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన చింతకాని నూతన ప్రెస్ క్లబ్ కమిటీ

అధ్యక్షురాలిగా జొన్నలగడ్డ మల్లేశ్వరి, కార్యదర్శిగా గుడిది పిచ్చయ్య పరిచయం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి..చింతకాని, అక్టోబర్ 30:చింతకాని మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు శుక్రవారం మండలంలోని వివిధ శాఖల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి తమను తాము పరిచయం చేసుకున్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ మల్లేశ్వరి, కార్యదర్శి గుడిది పిచ్చయ్య ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అధికారులను కలిసి నూతన కమిటీ వివరాలను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంబటి శాంతయ్య గడ్డం విజయ్, గండారపు రామారావు, గంటల తిరుపతాచారి, శెట్టి సురేష్, చాపలమడుగు మంగతాయి, వేర్పుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, ప్రజలకు మరియు అధికారులకు మధ్య వారధిగా వ్యవహరించడంలో పాత్రికేయుల పాత్రపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తూ, మండల అభివృద్ధికి నిర్మాణాత్మకంగా సహకరిస్తామని నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు.

మోటార్ సైకిల్స్ ర్యాలీ నవంబర్ 7న కొత్తగూడ లో జరుగు కామ్రేడ్ పాలడుగు క్రిష్ణ స్మారక బహిరంగ సభ జయప్రదం చేయండి

సికె న్యూస్ అక్టోబర్ 30 మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి:దుర్గం మురళి :నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగా నవంబర్ 7న కొత్తగూడ లో జరుగు కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడా లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్స్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా కామ్రేడ్ సూర్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ దోపిడి, పిడన,అసమానతలు లేని నూతన సమాజం కోసం భారత విప్లవధ్యంలో అమరత్వం పొందిన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు సభలను గ్రామ గ్రామాన విస్తృతంగా జరపాలని కోరుతూ నవంబర్ 7న కొత్తగూడ లో జరుగు కామ్రేడ్ పాలడు కృష్ణ స్మారక బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, శ్రీశైలం,రాజమల్లు పూర్ణచందర్, బుర్కా బుచ్చి రాములు, గజ్జి సోమయ్య, నిర్మల, ఉడుత వెంకన్న, తాళ్ల పెల్లి ప్రభాకర్, భూక్య శంకర్, మోహన్, బిచ్చు, రామచంద్రు, రాజా, మద్దెల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జమ్ములమ్మ మరియు పరశురామ స్వామి దేవస్థానము

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :తేదీ 30- 10 -2026 శుక్రవారం రోజున శ్రీ జమ్ములమ్మ మరియు పరశురామ స్వామి దేవస్థానం యందు వెంకటేశ్వరి -గద్వాల డివిజన్ పర్యవేక్షకురాలు-దేవాదాయ ధర్మాదాయ శాఖ గార్ల ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం లో ఆలయ సిబ్బంది ,భక్తులు మరియు మహిళా గ్రూపు సభ్యుల సహకారంతో నిర్వహించగా ఇట్టి లెక్కింపు యందు కరెన్సీ రూపేనా రూ,, 10,06,660 /-లు మరియు నాణెముల రూపేనా రూ,,86,472 /- లు రాగా మొత్తం కలిపి 120 రోజులకు గాను రూ,, 10,93,132 /- అక్షరాల పది లక్షల తొంభై మూడు వేల నూట తొంభై మూడు వేల ఒక్క వంద ముప్పై రెండు మాత్రమే వచ్చినదని ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ ఆర్ పురేందర్ కుమార్ తెలిపారు. ఇట్టి హుండీ లెక్కింపు యందు మిశ్రమ బంగారం కానీ వెండి కానీ ఏమి రాలేదని తెలిపారు.

ఖమ్మం జిల్లా జనసేన పార్టీ ముఖ్య అతిధుల సమావేశం లో చలో హైదరాబాద్.

సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:హైదరాబాద్‌లోని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో (మణికొండ)లి నిర్వహించిన ప్రతిష్టాత్మక "జనసేన తెలంగాణ అలయ్ బలయ్" (అలై బలై)ఆత్మీయ సమ్మేళన వేడుకలకు హాజరయ్యేందుకు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జనసేన పార్టీ పిఓసి సభ్యులు తాళ్లూరు డేవిడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు,మిట్టపల్లి రామారావు,జొన్నలగడ్డ బ్రద,ప్రభాకర్ చిన్నపంగు, ఎస్.కె, అమీద్, చింతల నరేష్ వర్మ,ముఖ్య నాయకులు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లడం జరిగింది.

చలో కొత్తగూడెం అక్టోబర్ 31 న

17వ ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల అధ్యక్షుడు పిలుపు

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 30. 17వ.ఆవిర్భావసభనుపురస్కరించుకొని కొత్తగూడెంలో నిర్వహించనున్న సభకు వలిగొండ మండలంలోని ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మేధావులు మహిళలు ఉద్యమకారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం ప్రజా ఫ్రంట్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ 17వ ఆవిర్భావ సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సభలో ప్రజా సమస్యలు,సామాజిక అసమానతలు,ప్రజలహక్కులు, భవిష్యత్ కార్యాచరణ వంటిఅంశాలపైచర్చించనున్నట్లు తెలిపారు. వలిగొండ మండలంనుంచినాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పత్రికా ప్రకటనలో కోరారు.

అర్హత కలిగిన పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలి.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 30.మన ఓటు మన గొంతు నినాదంతో ఉద్యమకారుల ఫోరం ప్రారంభించిన ప్రచారంలో భాగంగా డిగ్రీ అర్హత కలిగి మూడు సంవత్సరాల కాలవ్యవధి ఉన్న ప్రతి అభ్యర్థి రాష్ట్రంలో జరగబోయే రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం మరియు హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాలకు జరగబోయే ఎన్నికల కొరకు తమ తమ జిల్లాలలోని అర్హులైన అభ్యర్థులు పాతవారు రెన్యువల్ చేసుకుని కొత్త వారు అప్లై చేసుకోవాలని పట్ట బద్రులైన విద్యావంతులు ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవడానికి అర్హులైన వారిని ప్రజలకు సేవ చేసే నాయకుని తెలంగాణ రాష్ట్ర ఉద్యమం పై అవగాహన కలిగిన వ్యక్తిని పట్టభద్రులైన విద్యావంతులు ప్రజా సేవకునిగా ప్రజల కొరకు సేవ చేసే విధంగా ఉండాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు

మధిర అక్టోబర్ 30(సికె న్యూస్)మధిర గత శాసనసభ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు, కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.మధిరలోని శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థను సందర్శించిన సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ పాలనలో కొనసాగిన ప్రజా సమస్యలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కొనసాగుతున్నాయని, పాలకులు మారినా ప్రజల పరిస్థితుల్లో ఆశించిన మార్పు రావడం లేదని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేందుకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పట్టభద్రులు తమ ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.

నవంబర్ 6వ తేదీలోపు పట్టభద్రుల ఓటరు నమోదు పూర్తి చేసుకోవాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ నవంబర్ 6వ తేదీలోపు తమ ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థకు చెందిన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పట్టభద్రుల ఓటరు నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని, అర్హులైన ఇతర పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రచారంపై మేధావులు అప్రమత్తంగా ఉండాలి

ఇటీవల కాలంలో రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా జరుగుతున్న ప్రచారంపై శ్రీధర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గోబెల్స్ ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎస్ఐఆర్ (ాx=) ప్రక్రియపై కాంగ్రెస్, దాని అనుబంధ పార్టీలుగా వ్యవహరిస్తున్న శక్తులు చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు వాస్తవాల ఆధారంగా పరిశీలించాలని సూచించారు.

విదేశీ శక్తుల తోడ్పాటుతో మూకస్వామ్య ధోరణులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో మేధావులు, విద్యావంతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ సంస్థలపై ప్రజలకు నమ్మకం దెబ్బతినకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు సీనియర్ నాయకులు చిలువేరు సాంబశివరావు ఒఎ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్ చక్రవర్తుల వరదరాజన్ ఎఎఎ జిల్లా కార్యదర్శి దుగ్గిదేవర మణికంఠ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గడ్డం భవానీ నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

మోటమర్రి రైల్వే బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్

మధిర అక్టోబర్ 30(సికె న్యూస్) మోటమర్రి గ్రామంలో ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణ పనుల నిమిత్తం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థల పరిశీలన చేపట్టారు.బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఆయన గురువారం గ్రామానికి విచ్చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు మరియు గ్రామ పెద్దలకు పలు సూచనలు చేశారు.రైల్వే బ్రిడ్జి అందుబాటులోకి వస్తే మోటమర్రి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయని, పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మోటమర్రి గ్రామ గౌరవ సర్పంచ్ శ్రీ మర్రి సురేష్ గౌరవ ఉప సర్పంచ్ శ్రీ బక్క కిరణ్ కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం:

- ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో రూ. 85 లక్షలు తాగునీటి అవసరాలకు కేటాయింపు
- మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) అక్టోబర్ 30:చౌటుప్పల్ పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.రానున్న ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు కౌన్సిల్ రూ. 85 లక్షలు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా కొత్త బోర్లు, మోటార్లు, పైప్‌లైన్ల ఏర్పాటు, ప్రైవేటు బోర్ల లీజు మరియు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టనున్నారు.

అలాగే వివిధ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణం, ఊర చెరువు పూడికతీత తదితర అభివృద్ధి పనులకు రూ. 1.06 కోట్లకు పైగా, మున్సిపల్ కార్యాలయ సాధారణ పరిపాలన, నిర్వహణ మరియు ఇతర అవసరాలకు రూ. 28.27 లక్షల నిధులకు కలిపి మొత్తం రూ. 2.28 కోట్లకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, రాబోయే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, చౌటుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కౌన్సిల్ ఈ నిర్ణయాలు తీసుకుంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు: కోసనం రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మి, పల్లె లావణ్య, ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్, ఆలె శైలజ, కాసర్ల మంజుల, బద్రి గాలయ్య, దేవి రమ్య, పాక చిరంజీవి, బత్తుల వాణి, ఉడుగు జ్యోతి, గడ్డం ఇందిర, బత్తుల జయమ్మ, చింతల ఉమామహేశ్వరి, బుడ్డ సురేష్,పిల్లలమర్రి మధుసూదన్, హనుమ మహమ్మద్ మరియు కో-ఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు, సందగ ల్లవిజయ, షేక్ సబీనా.హాజరైన వివిధ శాఖల అధికారులు:

డాక్టర్ డి. చంద్రశేఖర్ (ఆర్ ఎం ఓ, హెల్త్), ఎం. గోవర్ధన్ (ఎఫ్ ఎస్ ఓ, ఫారెస్ట్), బి. నవీన్ (ఏ ఈ ఈ, ఆర్ అండ్ బి), జి.లక్ష్మి (ఏ ఈ ఈ, ఐడ జూాణణ), ఇ. గురువారావు (ఎంఈఓ, ఎడ్యుకేషన్), లక్ష్మీనారాయణ (ఈ ఈ, మిషన్ భగీరథ) తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వేడుకల్లో భాగంగా 1,600 మీటర్ల రన్

సికె న్యూస్ అక్టోబర్ 30 మహబూబాబాద్ జిల్లా (ప్రతినిధి : మురళి కొత్తగూడ మండలం లోని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా కొత్తగూడ సెంటర్‌లో 1,600 మీటర్ల పరుగు (రన్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్,గంగారం ఎస్సై కోటేశ్వరరావు పాల్గొని పరుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో రన్నింగ్ చేయడం ద్వారా శారీరక దేహదారుఢ్యాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళిన బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ పరుగు పందెంలో స్థానిక విద్యార్థులు, యువకులు, ఆటో డ్రైవర్లు విశేషంగా స్పందించి పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

నిరుపేద ఆదివాసి ప్రజలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు.

- ఈనెల 26న జరిగిన మెడికల్ క్యాంపులో నాలుగు గ్రామాల లోని 16 మంది బాధితులకు కంటి శస్త్ర చికిత్సలు తేలింది.
- మొదటి విడతలో తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతున్న 3 ముగ్గురికి కంటి చికిత్సలు పూర్తి.

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

జిల్లా ఎస్పీకి జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ ప్రజలు. అంబుగాం,గిరిగాం నుండి ఆదిలాబాద్ కు ఉచితంగా తీసుకువచ్చి శస్త్ర చికిత్స చేసి తిరిగి గ్రామాలకు చేరవేత. వివరాలలో ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోని అంబుగాం, గిరిగాం, అత్తం గూడ, లింగ గూడ గ్రామాలలో ఈనెల 26న జిల్లా పోలీస్ శాఖ తరఫున తాంసి మండలం గిరిగాం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో కంటి సమస్యతో బాధపడుతున్న 16 మందికి శస్త్ర చికిత్సలు అవసరం అని గుర్తించడం జరిగింది. ఈ ఆదివాసీలకు ఎవరు కూడా సహాయం చేయని పక్షంలో, వారికి అండగా, తోడుగా వారికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ 16 మందిలో ముగ్గురికి,

1 . దుర్వ బుజంగరావు (67), అంబుగాం
2. పర్ధాన్ రామారావు (62), గిరిగాం,
3. తొడసం తులసిరామ్ (55), వారికి ఆదిలాబాద్ పట్టణంలోని ప్రముఖ కంటి వైద్యశాల ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి నందు, వారి సొంతఖర్చుతో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి, మందులు అందజేయడం జరిగింది. ఆదివాసి గిరిజనులు కావున గ్రామము నుండి హాస్పిటల్ కి రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఈ చర్యకు గ్రామ ప్రజలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి జీవితాంతం రుణపడి ఉంటామని తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి డాక్టర్ల శ్రేయ, సిద్ధూన్, అఫ్రిద్, అనిషా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. రంజిత్ కుమార్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు అత్రం తూర్పాబాయి యశ్వంతరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు చోరీ అనే వాళ్లకు ఎమ్మెల్సీ ఎన్నికలే గుణపాఠం. బిజెపి జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు

మధిర అక్టోబర్ 30(సికె న్యూస్)ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇతర రాష్ట్రాల్లో విజయం సాధించిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా బిజెపి ఖమ్మం జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు మాట్లాడుతూ ఈవీఎంలు టాంపరింగ్ చేసి ఓట్లను దొంగిలించి బిజెపి గెలుస్తుందని విమర్శిస్తున్న కుహనా మేధావులకు దేశంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే గుణపాఠమని బిజెపి జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు ఎద్దేవా చేశారు. ఉత్తర ప్రదేశ్ ,మహారాష్ట్ర, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బ్యాలెట్ ఓటుతో అత్యధిక ఎమ్మెల్సీ స్థానాల్లో దేశ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి దేశ ప్రజలందరూ బిజెపికి పట్టం కట్టి బిజెపి వైపే ఉన్నారని నిరూపించి ఈవీఎంలపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ దాని మిత్రపక్షాలకు కళ్ళు తెరిపించారని ఆయన తెలిపారు. దేశ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ఇకనైనా ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని ప్రతిపక్ష పార్టీలకు ఆయన హితవు పలికారు.

నూతన వస్త్రాలు బహుకరణ కార్యక్రమం నకు హాజరైన కొత్తపల్లి

మధిర అక్టోబర్ 30(సికె న్యూస్)మధిర రిక్రియేషన్ క్లబ్ ఆవరణం లో గల ఫంక్షన్ హాల్ నందు జరిగిన మడుపల్లి మోహన్, జ్యోత్స్న దంపతుల కుమార్తె అభినయ కు నూతన వస్త్రాల బహూకరణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం నకు ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకులు,, గురు ఫౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురుప్రసాద్ హాజరై చిరంజీవి అభినయ ను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో గురుప్రసాద్ తో పాటు జేఏసీ నాయకులు సగ్గుర్తి ప్రకాష్ రావు,సగ్గుర్తి మోజెష్,యంఆర్పీయస్ మండల అధ్యక్షుడు వేల్పుల పవన్ కళ్యాణ్,యంయస్పీ మండల నాయకులు వేల్పుల మోహన్, నాయకులు కాసాని నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి

- గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలి
- నేరాల నియంత్రణకు పటిష్టమైన గస్తీ నిర్వహించాలి
- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- సిబ్బందికి విధులలో క్రమశిక్షణ, నిజాయితీ తప్పనిసరి.
- పెండింగ్ కేసుల దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలి
- వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ శుక్రవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, వివిధ కేసుల ఫైళ్లు, పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ వాహనాల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, మట్కా వంటి కార్యకలాపాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. పటిష్టమైన గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సేవించే యువతను గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తూ వారిని సాధారణ జీవనంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనలో విశేషంగా కృషి చేసే పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, బాధితులతో గౌరవంగా, సౌమ్యంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరికీ సమానంగా విధులు కేటాయించేలా పర్యవేక్షించాలని, ప్రతి వారం పరేడ్ నిర్వహిస్తూ శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలని తెలిపారు. కేసుల దర్యాప్తు పూర్తి చేసి, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేసి నేరస్తులకు కోర్టులో శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు నిందితులు విచారణకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా పర్యవేక్షించాలని, కోర్టుకు హాజరుకాని వారిపై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పోలీస్ స్టేషన్‌లోని ప్రతి రికార్డు, కేసు ఫైల్‌ను క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖకు ఉన్న కీర్తి ప్రతిష్టలు ఏమాత్రం తగ్గకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. సిబ్బంది వృతిల పట్ల నిజాయితీ తో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, సంజయ్,

ఆదిలాబాద్ జిల్లా ఆశీర్వాదం.. మీ దీవెనల కోసమే వచ్చాం

సికె.న్యూస్.ఇంద్రవెల్లి, ప్రతినిధి.ఆదిలాబాద్

పంటలు వేయవద్దన్న ముఖ్యమంత్రి అధికారంలో ఉండొద్దు
ఆదిలాబాద్ జిల్లాలో ఎకరం నీళ్లు ఇవ్వని బీఆర్ఎస్.. ఏ మొఖం పెట్టుకోని ఇక్కడ గర్జన సభ పెడుతుంది?
చనఖా – కొరటా ప్రాజెక్ట్ ను 368 కోట్ల నుంచి రూ. 2100 కోట్ల పెంచి భారీ అవినీతి చేశారు
ఈ సొమ్ము గుంటనక్క మింగిందా? బీఆర్ఎస్ ఖాతాలో చేరిందా సమాధానం చెప్పాలి
సామాజిక న్యాయమని మాట్లాడటం కాదు.. చేతల్లో చేసి చూపిస్తున్నాం
రెండు ఎమ్మెల్సీ సీట్లకు బీసీలనే అభ్యర్థులుగా ప్రకటించి రాజకీయాల్లో మార్పు తెచ్చే పనిచేస్తున్నాం
ఆదిలాబాద్ పాంచజన్య సంకల్ప సభలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

కవిత గారి కామెంట్స్

విప్లవానికే వన్నె తెచ్చిన ఇంద్రవెల్లి పుణ్యభూమికి పాదాభివందనం
స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఈ ప్రాంత మహానీయులు రామ్ జీ గొండు, వన్నెల ఎల్లన్న, వెడమ రాము గార్లను గుర్తు చేసుకుంటూ మనస్ఫూర్తిగా వారికి నివాళులు అర్పిస్తున్నాం
జల్, జమీన్, జంగల్ అంటూ పోరాటం చేసి కొమురం భీమ్ గారిని తలుచుకుంటూ నివాళులు అర్పిస్తున్నాం
శిడెం శింబు, కొమురం సూరు గారిని కూడా గుర్తు చేసుకుంటూ నివాళి అర్పిస్తున్నాం
ఆనాడు తమ పంటను దోచుకుంటున్న వాళ్ల నుంచి కాపాడుకునేందుకు ఆదివాసీలు మీటింగ్ పెట్టుకోవాలని చూస్తే మీటింగ్ వచ్చే వారిని పొట్టన బెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
ఆదివాసీలను పిట్టలను కాల్చినట్లు కాల్చిన పాపం కాంగ్రెస్ దే. ఆ దుఖ్ఖానికి సంబంధించి స్థూపం ఇక్కడే ఉంది
అయినా సరే కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వచ్చి క్షమాపణ అడిగితే నాలుగు సీట్లు ఇచ్చిన గొప్ప మనసు ఇక్కడి ఆదివాసులది
అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి వీరులకు రూ. 25 లక్షలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోలేదు
కేవలం రూ. 5 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు
ఇంద్రవెల్లి అంటేనే హక్కుల కోసం వీరోచితంగా పోరాడిన వీరులు గుర్తుకు వస్తరు
వారిని ఆదర్శంగా తీసుకోని మనం ఏ పోరాటమైనా చేస్తాం.
అలాంటి ఆదివాసీ బిడ్డలను ఈ ముఖ్యమంత్రి మోసం చేశారు
నాగోబా తల్లి దయతో మా పార్టీ తొలి జెండా ఇక్కడ నుంచే ఎగురుతుందని గట్టిగా నమ్ముతున్నా
ఆదిలాబాద్ అంటేనే ఆదివాసులు, అడవులు, సహజ సంపద ఉన్న జిల్లా
ప్రకృతి ఈ జిల్లాకు అన్ని ఇచ్చినప్పటికీ నాయకులకు మాత్రం అభివృద్ధి చేసే మనసు రావటం లేదు
ఇప్పటికీ కూడా ఇక్కడ చాలా పేదరికం ఉంది. 750 ఊళ్లకు కనీసం స్కూల్ లేదంటే ఎంత బాధాకరం
రంగారెడ్డి లో తలసరి ఆదాయం 11 లక్షలు ఉంటే ఉమ్మడి ఆదిలాబాద్ లో 2 లక్షలు కూడా లేదు. అంటే ఎంత వ్యత్యాసం
ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కువ ఆదాయం ఆదిలాబాద్ జిల్లా నుంచే వచ్చేది. కానీ ఇప్పుడు 27 వ స్థానంలో ఉంది
అధికారంలోకి వచ్చాక రెండు నెలలకు ఒక్కసారి జిల్లాకు వస్తానన్న ముఖ్యమంత్రి మూడేళ్లలో రెండుసార్లు మాత్రమే వచ్చాడు
ఆయన ఈ జిల్లా ప్రజలకు ఇచ్చిన ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదు
అందుకే మేము వారిని ప్రశ్నించి, ప్రజలు మేలు చేసేందుకు కొత్త రాజకీయ శక్తిగా వచ్చాం
తెలంగాణ తెచ్చుకున్న తర్వాత మనం ఆశించినంత అభివృద్ధి జరగలేదు
కాగజ్ నగర్ లో లక్షా 5 వేల ఎకరాలకు నీళ్లు రావాల్సి ఉంటే 6 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారు
కేపీ రావు, జగన్నాథ ప్రాజెక్టులు ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయి
12 ఏళ్లుగా తుమ్మిడి హెట్టి పేరు చెప్పి బీఆర్ఎస్, కాంగ్రెస్

ప్రజలను మురిపిస్తున్నాయే తప్ప ఆ ప్రాజెక్ట్ కట్టలేదు
తుమ్మిడి హెట్టిని పూర్తి చేసి ఉంటే ఈ జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవి
కరువు వచ్చిందని చెబితే ఇళ్లు అంటుకున్న తర్వాత బాయి తవ్వినట్లు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నాడు
తుమ్మడి హెట్టి కోసం ఇప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్తున్నాడు? ఇన్నాళ్లు ఏం చేసినట్లు?
ముందు మీరు 152 మీటర్లకు ప్రాజెక్ట్ కట్టి, ఒప్పందం ప్రకారం 148 మీటర్లకే నీళ్లను నిల్వ చేయండి
చరిత్రలో రైతులను పంటవేయవద్దని చెప్పిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
వ్యవసాయం తప్ప వేరే పని తెలియని రైతులను పంట వేయవద్దంటే వారిని ఏ విధంగా ఆదుకుంటారో చెప్పాలి కదా?
రైతులను పంటలు వేయవద్దన్న ముఖ్యమంత్రి మరి పదవిని వదిలేస్తాడా?
కరువు వస్తది అని తెలిసి కూడా ఈ ముఖ్యమంత్రి ఇన్ని రోజులు ఏమీ పట్టించుకోలేదు
అనేక కుట్రలు, మోసాలు చేస్తూ ప్రజలను వంచిస్తున్నారు
వారి మోసాలను, కుట్రలను ప్రజలకు తెలియజేసేందుకే మేము మీ ముందుకు వచ్చాం
పాంచజన్యం పేరుతో ఐదు కీలకమైన అంశాలను మేము ప్రాధాన్యంగా పెట్టుకున్నాం
ప్రైవేట్ లో మెరుగైన ఉచిత విద్య, వైద్యం ఇస్తామని నేను మీకు భరోసా ఇస్తున్నా
మా యువతకు వారి ఆలోచనలకు అనుగుణంగా రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు వ్యాపారం చేసుకునేందుకు రుణం ఇస్తాం
ఒక్కసారి ఆరోగ్యం బాగాలేకపోతే నాలుగు నెలల జీతం ఖర్చయ్యే పరిస్థితి ఉంది
అందుకే మనకు కచ్చితంగా ప్రైవేట్ లోనూ మెరుగైన ఉచిత విద్య, వైద్యం కావాల్సిందే. అది నేను ఇచ్చి చూపిస్తా
ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రిమ్స్ లో పిల్లలు చనిపోతే వచ్చేందుకు ఈ ముఖ్యమంత్రికి తీరిక లేదు
రైతులకు నీళ్లు, కరెంట్, యూరియ ఇవ్వటం లేదు. వాళ్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు
రైతులకు మేలు చేస్తూ వారు గౌరవం పొందేలా మా పార్టీ చర్యలు చేపడతుంది
ఐటీడీఏ లో జీవో 57 తో సహా 27 జీవోలను మళ్లీ అమలు చేయాలి
1972 లో ఆస్తులు కొనుక్కున్న ఆదివాసీలకు న్యాయం జరగాలి
ఆదివాసీ మహిళలు రక్త హీనతం బాధపడుతున్నారు. ఐటీడీఏ నుంచి పోషకాహారం పెడతామని పెట్టటం లేదు
రిమ్స్ హాస్పిటల్ దగ్గర ఉన్న హెల్త్ సెంటర్లు చాలా ఆధ్వాన్నంగా ఉన్నాయి
ఇక బీఆర్ఎస్ పార్టీ ఇక్కడ గర్జన సభ పెడుతుందంట. వాళ్ల గర్జన కాదు తర్జన భర్జన
సిద్దిపేట బాబు సభ పెట్టుకోని సిరిసిల్ల బాబు పిలవలేదంట. అందుకే సిరిసిల్ల బాబు ఆదిలాబాద్ గర్జనకు సిద్దిపేట బాబును పిలవటం లేదు
సిరిసిల్ల, సిద్దిపేట బాబుల పంచాయితీలో ఆ పార్టీ కార్యకర్తలు ఆగమావుతున్నారు
రైతు గర్జన పేరుతో ఆదిలాబాద్ కు వస్తున్న కేటీఆర్ ను నేను కొన్ని ప్రశ్నలు అడుగుతున్న
అధికారంలోకి వస్తే ఆదిలాబాద్ కు యూనివర్సిటీ ఇస్తామని కేసీఆర్ చెప్పినప్పటికీ ఎందుకు ఇవ్వలేదు?
ఈ ప్రాంతానికి పదేళ్లలో ఒక్క యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజ్ ఇవ్వలేదు
సిర్పూర్ కాగజ్ నగర్ మిల్లు కోసం ప్రైవేట్ వ్యక్తులకు వెయ్యి కోట్లు ఇచ్చారు. కానీ కార్మికులకు మాత్రం ఏమాత్రం మంచి చేయలేదు
పదేళ్లలో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను, నిజామాబాద్ లో షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు తెరిపించలేదు
సీసీఐ ని మీరు కాపాడి ఉంటే ఇవ్వాళ పరిస్థితి వచ్చేది కాదు
సీసీఐ ని తెరిపించకుండా మోసం చేసిన పాపంలో బీఆర్ఎస్ మొదటి స్థానంలో ఉంటే కాంగ్రెస్ రెండో స్థానంలో, బీజేపీ మూడో స్థానంలో ఉంటుంది
గోదావరి, ప్రాణహిత నదులు ఉన్నప్పటికీ ఎందుకు ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు
తుమ్మిడి హెట్టి కట్టి ఉంటే రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవి.
మొత్తంగా జిల్లాలో ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సి ఉన్న ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు
రైతులకు నీళ్లు ఇవ్వని మీరు రైతు గర్జన పేరుతో ఏ మొఖం పెట్టుకోని వస్తున్నారు
చనఖా కొరటా ప్రాజెక్ట్ రూ. 368 కోట్లు ఉంటే దాన్ని వ్యయాన్ని ఏకంగా 2100 కోట్లకు పెంచారు
రా మెటీరియల్ ధర ఎంత పెరిగిన సరే ప్రాజెక్ట్ కాస్ట్ 2100 కోట్లకు పోతుందా? యువత ఆలోచించాలి
ఈ అవినీతి సొమ్ములు మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జోగు రామన్న ఇళ్లకు పోయాయా?
లేదంటే గుంటనక్క మింగేసిందా? లేక బీఆర్ఎస్ పార్టీ అకౌంట్ లోకి పోయాయా చెప్పాలి?
ఈ జిల్లాలో ఉన్న పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బీజేపీ ఎమ్మెల్యేలుగా ఉండి రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వటం లేదు
ఆదిలాబాద్ లో 80 లక్షల క్వింటాళ్ల పత్తి పండుతుంది. పరిశ్రమల శాఖ మంత్రి గా ఉన్న కేటీఆర్ కనీసం ఇక్కడ టెక్స్ టైల్ పార్క్ ను కూడా ఎందుకు ఏర్పాటు చేయలేదు?
మేము అడిగే ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పిన తర్వాత మీరు ఏ సభ అయిన పెట్టుకోండి
ఇక ఈ ముఖ్యమంత్రి రెండు నెలలకు ఒకసారి వస్తానని చెప్పి మూడేళ్లలో రెండుసార్లు మాత్రమే జిల్లాకు వచ్చారు
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు
ఈ జిల్లాలో నలుగురు కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలను గెలిపిస్తే ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారు
తుమ్మిడి హెట్టిని ఎప్పుడు నిర్మిస్తారో ఈ ముఖ్యమంత్రి చెప్పాలి
ఆదిలాబాద్ జిల్లాలో అన్ని ప్రాజెక్ట్ లను పెండింగ్ పెట్టి ఇరిగేషన్ కు నాశనం చేశారు
గోదావరి పుష్కరాల కోసం రూ. 2 వందల కోట్లు కేటాయించి ఇంకా ఒక్క పని ప్రారంభించలేద
మంచిర్యాల ఎమ్మెల్యే రౌడీ. ఆయన కనీసం మంత్రిని కూడా రానివ్వటం లేదు
ఆయన కారణంగా మంచిర్యాల ప్రజలకు అన్యాయం జరుగుతోంది
బీజేపీ మతాల పంచాయితీ పెట్టి గెలవాలని చూస్తోంది
తెలంగాణలో హిందూ, ముస్లింలు శాంతియుతంగా ఉండాలని ఆలోచించే స్వభావం మనది
కానీ మతాల గొడవలు పెట్టి గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ముస్లింలు ఆలోచించాలి
అన్ని పార్టీలు మిమ్మల్ని మోసం చేశాయి. మేము మీ గొంతుకగా మీ కోసం పోరాటం చేస్తాం
సామాజిక న్యాయం అంటే మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నాందరెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ తరపున బీసీ అభ్యర్థులకు అవకాశం ఇచ్చా
ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్, డబ్బులు లేని శ్రీకాంత్ గౌడ్, ఆకాశ్ లు మన అభ్యర్థులు కానీ వాళ్లు చదువుకున్న యువకులు, తెలంగాణ కోసం పనిచేసిన వాళ్లు
ఇలాంటి వాళ్లకు అవకాశం ఇస్తే రాజకీయాలు మారుతాయి. రాజకీయాలు మారితే రాష్ట్రం మారుతుంది
ఆదివాసీలు, ఆదిలాబాద్ జిల్లా ప్రజల ఆశీర్వాదం కోసం ఇక్కడకు వచ్చాను
మీ ఆశీర్వాదంతో జిల్లాలోని అన్ని సీట్లలో మా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆశిస్తున్నా

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో రక్షణకు సమిష్ఠ కృషి

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బాలల హక్కుల పరిరక్షణతో పాటు వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు ప్రజాప్రతినిధులు సూచించారు షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో మహిళలు బాలికలపై జరుగుతున్న హింస వేధింపులు మరియు బాల్యవివాహాలు నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది మహిళలకు రక్షణ కల్పించడం బాలికలకు విద్య అందించడం బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు ప్రతి చిన్నారికి విద్య ఆరోగ్యం రక్షణ సమాన అవకాశాలు కల్పించాలని బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉంటుందని సర్పంచుల సంఘం ఎర్రోళ్ల జగన్ అన్నారు బాలలపై హింస వేధింపులు , బాల కార్మికుల వ్యవస్థ బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు చిన్నారులకు ఏదైనా సమస్య అన్యాయం జరిగినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు బాలల భద్రత సమాజ భవిష్యత్తుకు పునాది అని తెలిపారు బాలల రక్షణ కేవలం ప్రభుత్వ శాఖలదే బాధ్యత మాత్రమే కాదని కుటుంబాలు పాఠశాలలో అంగన్వాడి సిబ్బంది ప్రజాప్రతినిధుల స్వచ్ఛంద సంస్థల సమావేశం తో పనిచేసినప్పుడే పిల్లలకు స్వేచ్ఛ కల్పించడం సాధ్యమవుతుందని ఈ కార్యక్రమంలో వివరించారు బాలల సమస్యలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ కౌన్సిలర్ అనిత ఐసిడిఎల్ సూపర్వైజర్ రేవతి ఎస్ సి పి ఎస్ సిబ్బంది శ్రీలత అశ్విత స్వచ్ఛంద సంస్థల సిబ్బంది గీత ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి వార్డ్ మెంబర్లు ఉపాధ్యాయులు రఘుపతి రెడ్డి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి అంగన్వాడీ టీచర్ ఫస్ట్ సెంటర్ బుజ్జమ్మ రెండవ సెంటర్ జ్యోతి ఆశా వర్కర్ , లక్ష్మమ్మ కిశోర బాలుడు బాలికలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

కొత్తూరు సమీపంలో రైలు ఢీకొని వ్యక్తి మృతి..

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 30 :రంగారెడ్డి జిల్లా కొత్తూరు రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం ఒక విషాద సంఘటన వెలుగుచూసింది. కాచిగూడ నుంచి అశోకపురం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు (ట్రైన్ నెం: 12785) ఢీకొని, సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటనపై స్టేషన్ మాస్టర్ విష్ణువర్ధన్ ఫిర్యాదు చేయగా, రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి. మల్లేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి ఆనవాళ్లు వయస్సు: 30 నుంచి 35 సంవత్సరాలు (పురుషుడు)
దుస్తులు: ఎరుపు రంగు టీ-షర్ట్, నీలం రంగు (బ్లూ) ప్యాంట్
ప్రత్యేక గుర్తులు: కుడి చేయి మరియు ఎడమ భుజంపై శంఖం ఆకారంలో టాటూలు (పచ్చబొట్లు) ఉన్నాయి. మృతుడు ఒడిశా లేదా బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఆనవాళ్లు కలిగిన వ్యక్తికి సంబంధించిన వివరాలు గానీ, కుటుంబ సభ్యులు లేదా బంధువుల సమాచారం గానీ తెలిసిన వారు వెంటనే రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.
సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు: 9948090426,ం

తూర్పుగూడెం గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు - - సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు.పెగల్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ రోడ్డు నిర్మాణ పనులతో గ్రామ ప్రజలకు రాకపోకల్లో సౌకర్యం కలగనుంది.ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్, సర్పంచ్ కోరం హనుమంతు, ఉప సర్పంచ్ ఝాన్సీ, గ్రామ శాఖ అధ్యక్షులు మురళీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వయ్య, భద్రు, భాస్కర్,లింగ తదితరులు పాల్గొన్నారు.

ట్రక్కు లారీ ఢీ కొని ఒకరి మృతి కేసు నమోదు చేసుకున్న కొత్తూరు పోలీసులు

- కొత్తూరు పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట
- మృతుడి భార్య జ్యోతి కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ అక్టోబర్ 30
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-44పై, కొత్తూరు ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ సమీపంలో వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరు,తీవ్రంగా,గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే, అరబింద్ యాదవ్ (22), ముఖేష్ కుమార్ సా (21) ఇద్దరూ వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరూ 29.10.2026న తమ స్కూటీ నంబర్ ౧+-07-ూఖ-7080పై షాద్నగర్కు పనినిమిత్తం వెళ్లి, పని ముగించుకుని రాత్రి హైదరాబాద్కు తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో కొత్తూరు ఐఓసీఎల్ పెట్రోల్ బంక్ సమీపానికి వద్దకు చేరుకోగానే, పెట్రోల్ బంక్ నుంచి జాతీయ రహదారిపైకి వస్తున్న ట్రైలర్ లారీ నంబర్ ూా-12-ఖదీ-5670 నెంబర్ గల లారీ డ్రైవర్, రహదారిపై వస్తున్న వాహనాలను గమనించకుండా అజాగ్రత్తగా లారీని రోడ్డుపైకి తీసుకురావడంతో, స్కూటీ లారీ కుడివైపు భాగాన్ని ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న అరబింద్ యాదవ్ తీవ్ర రక్తగాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, ముఖేష్ కుమార్ సాకు తలపై తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కొత్తూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రుడిని మరియు మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా షాద్నగర్కు ప్రభుత్వ ఆసుపత్రి, తరలించారు.ఈ ఘటనపై మృతుడి భార్య జ్యోతి కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

శ్రీ సరస్వతి టాలెంట్ హైస్కూల్లో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' అవగాహన సదస్సు

గద్వాల, అక్టోబర్ 30: గద్వాల నియోజకవర్గ బాలల హక్కుల పరిరక్షణ, వారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి వి. శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి జి. నిష్కా పాత్రుడు, డీఎస్పీ మొగిలయ్య సూచించారు.
గద్వాల పట్టణంలోని గంజిపేటలో ఉన్న శ్రీ సరస్వతి టాలెంట్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం)లో శుక్రవారం 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా బాలల రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యాయ, పోలీసు అధికారులు విద్యార్థులకు బాలల భద్రత, హక్కులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాల నివారణ, బాలలపై లైంగిక దాడుల నిరోధం, పోక్సో చట్టం, బాలల చట్టపరమైన హక్కులు, ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. పిల్లలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, అన్యాయం జరిగినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలల రక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ మాకం బీచుపల్లి, ప్రిన్సిపాల్ రాచాల వెంకటయ్య గౌడ్, పాఠశాల ఇన్చార్జి శేషాచారి, వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయిల వసూళ్లపై అధికారుల ప్రత్యేక దృష్టి

మిల్లర్ల నుంచి బకాయిలు రాబట్టేందుకు చర్యలు వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:వనపర్తి జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్లో ఉన్న ధాన్యం బకాయిల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో ధాన్యం బకాయిల రికవరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బకాయిలు చెల్లించని మిల్లర్ల నుంచి పెండింగ్లో ఉన్న ధాన్యం బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని సూచించారు. రికవరీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.
ధాన్యం బకాయిల వసూలు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి శుక్రవారం రెవెన్యూ రికవరీపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని తెలిపారు. బకాయిల వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా రెవెన్యూ అధికారి రామ్రెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నల్లకాల్వలో టీడీపీ గూండాల బరితెగింపు.. సాక్షి విలేకరిపై హత్యాయత్నం!

- కర్రలతో విరుచుకుపడిన టీడీపీ మూకలు.. సాక్షి విలేకరి ఇంటిపై మూకుమ్మడి దాడి!
- జర్నలిస్టుకే రక్షణ లేదా? సాక్షి విలేకరిని హతమార్చేందుకు యత్నం!
- గ్రామస్తులు పెద్దఎత్తున రావడంతో పరారైన దుండగులు
- పారిపోతున్న క్రమంలో పట్టుబడిన ఒక వ్యక్తిని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు
- దాడికి ముందురోజే డీఎస్పీ సమాచారం ఇచ్చారు
- ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలని పోలీసులు ఉచిత సలహా
- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి ప్రోద్బలంతోనే దాడి జరిగిందని బాధితుడి ఆరోపణ
- దాడులకు భయపడేది లేదు.. మరింత పట్టుదలతో జర్నలిస్టుగా పనిచేస్తా: సుబ్బారెడ్డి

నంద్యాల జిల్లా: సి కె న్యూస్ అక్టోబర్ 30 నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం నల్లకాల్వలో సాక్షి దినపత్రిక విలేకరి ఎన్.వి. సుబ్బారెడ్డిపై టీడీపీ దుండగులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయన ఇంటిపైకి ఇన్నోవా కారులో వచ్చిన దుండగులు కర్రలతో దాడికి తెగబడ్డారు. ఇంట్లోకి చొరబడి ప్రాణాలు తీసేలా దాడి చేసేందుకు ప్రయత్నించగా, గ్రామస్తులు పెద్దఎత్తున అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. పారిపోతున్న వారిలో ఒకరిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ దాడి వెనుక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి ప్రోద్బలం ఉందని బాధితుడు ఆరోపించారు.
మీడియాతో సాక్షి విలేకరి సుబ్బారెడ్డి ఏమన్నారంటే..

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బెదిరింపులు
స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ అభ్యర్థులు పోటీ చేయాలని నిర్ణయించినప్పటి నుంచి ఆత్మకూరు మండలంలో ముఖ్యమైన నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు, బెదిరింపులు జరుగుతున్నాయి. నేను సాక్షి దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్నాను. ప్రజా సమస్యలపై వార్తలు రాయడంతో పాటు రాజకీయ పరిణామాలను కూడా ప్రజలకు తెలియజేస్తున్నాను. ఈ క్రమంలో నన్ను ప్రచారానికి దూరంగా ఉండాలని, ఎవరికి ఓట్లు వేయమని చెప్పకూడదని కొందరు బెదిరిస్తున్నారు. నా బంధువుల ద్వారా కూడా ప్రచారం మానుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఒత్తిడి తెస్తున్నారు.

దాడి జరిగే అవకాశం ఉందని ముందే హెచ్చరించిన పోలీసులు
దాడికి ముందు రోజు ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయులు నన్ను పిలిపించి, నీపై దాడి జరిగే అవకాశం ఉంది.. జాగ్రత్తగా ఉండు అని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారం చేయకుండా ప్రశాంతంగా విలేకరి పని చేసుకోవాలని సూచించారు. దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందే సమాచారం ఉన్నప్పుడు నా రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? మరుసటి రోజు ఉదయం నేను ఇంటి వద్ద ఉండగా ఇన్నోవా కారులో వచ్చిన నలుగురు నుంచి ఆరుగురు వ్యక్తులు కర్రలతో దాడికి దిగారు. వారి నుంచి తప్పించుకునేందుకు ఇంట్లోకి వెళ్లి గేటు వేసుకున్నాను. గ్రామస్తులు పెద్దఎత్తున అక్కడికి చేరుకోవడంతో దుండగులు పరారయ్యారు. పారిపోతున్న వారిలో ఒకరు తప్పించుకోలేకపోవడంతో గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనలో ఇన్నోవా కారు అద్దాలు కూడా ధ్వంసమయ్యాయి.

ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే దాడి.. భయపడేది లేదు
టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డి ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగిందని నేను భావిస్తున్నాను. గత కొన్ని రోజులుగా ఆయనకు సంబంధించిన వ్యక్తుల ద్వారా ప్రచారం మానుకోవాలని బెదిరింపులు వస్తున్నాయి. నల్లకాల్వలో ఎన్నికల ప్రచారం సమయంలో కూడా మా కార్యక్రమాలు, ప్రజల స్పందన ఆయనకు నచ్చలేదు. దాడులు, బెదిరింపులతో మమ్మల్ని భయపెట్టవచ్చని అనుకుంటున్నారు. నా ప్రాణానికి ఏదైనా హాని జరిగితే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్రెడ్డిదే బాధ్యత. ఇలాంటి దాడులు నన్ను వెనక్కి తగ్గించలేవు. సాక్షి విలేకరిగా నా బాధ్యతను మరింత పట్టుదలతో నిర్వర్తిస్తాను అని ఎన్.వి. సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

ప్రభుత్వం చేతిలో ఎస్ఈసీ కీలుబొమ్మ

సి కె న్యూస్ అక్టోబర్ 30 విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ను కలిసిన వైయస్ఆర్సీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం అక్కడే మీడియాతో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైయస్ఆర్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్రెడ్డి మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, వైయస్ఆర్సీపీ ఇచ్చిన ఫిర్యాదులపై ఎస్ఈసీ స్పందించాల్సిన తీరును వివరించారు.

విజయవాడ:
రాష్ట్రంలో వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ కనుసన్నల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) పని చేస్తోందని, టీడీపీ కార్యాలయానికి అనుబంధ విభాగంలా కమిషన్ ?యవహరిస్తోందని వైయస్ఆర్సీపీ నేతలు మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవస్థలు పని చేస్తున్నాయని, ఎన్నికల నిబంధనల అమలులో పక్షపాత ధోరణి కనిపిస్తోందని వారు స్పష్టం చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ తన బాధ్యతను విస్మరిస్తోందని ఆక్షేపించారు. వందలాది ఫిర్యాదులు, ఆధారాలు సమర్పించినా స్పందన లేకపోవడం ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోందని తెలిపారు.
ఈ అంశాలన్నింటిపై విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ను కలిసి వినతిపత్రం అందజేసిన వైయస్ఆర్సీపీ నాయకులు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు.
మీడియాతో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైయస్ఆర్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్రెడ్డి మాట్లాడారు.
ఈ సందర్భంగా వారు ఏమన్నారంటే..:

ఎన్నికల సంఘం బాధ్యత విస్మరించింది: లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ
ఎన్నికల పోలింగ్కు రెండు రోజుల ముందు కూడా వందలాది ఫిర్యాదులు, వీడియోలు, ఆడియో ఆధారాలు సమర్పించినా ఎస్ఈసీ కనీసం విచారణ చేపట్టలేదు. 150 మంది పోలీసు అధికారులపై రెండుసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. పోలీసు, రెవెన్యూ అధికారులు టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ నామినేషన్ పత్రాలు, పోలింగ్ ఏజెంట్ ఫారాలు చించేస్తున్నా పట్టించుకోవడం లేదు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి బ్రాంచ్ ఆఫీస్గా ఎస్ఈసీ మారిపోయింది.

పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలపై నిర్లక్ష్యం
రాష్ట్రంలో 12,224 పోలింగ్ కేంద్రాలకు కేవలం 36,351 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. గత ఎన్నికల్లో 60 వేల నుంచి 70 వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తే, ఇప్పుడు సగానికి తగ్గించడం వెనుక ఉద్దేశం ఏమిటి? బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, రిగ్గింగ్కు అవకాశం కల్పిస్తున్నారా? ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేయాలని న్యాయస్థానాలు చెప్పినా అమలు చేయడం లేదు. 12 వేలకుపైగా బూత్లలో 7 వేలకైనా ఈ సదుపాయాలు ఉన్నాయో లేదో స్పష్టత లేదు. సమస్యాత్మక కేంద్రాల జాబితాను కూడా వెల్లడించడం లేదు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం ఆగదు
కడప, పులివెందుల, కర్నూలులోని కొన్ని వార్డుల్లో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం లేదు. డబ్బులు పంచుతూ, పెన్షన్లు తొలగిస్తామని బెదిరిస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు. మాచర్లలో తల్లి మృతదేహాన్ని చూసేందుకు కూడా ఒక వ్యక్తిని అనుమతించని పరిస్థితి ఉంది. నెల్లూరు, గూడూరులో పోలీసు అధికారుల ప్రమేయంతో అభ్యర్థులను ప్రలోభపెట్టడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినా స్పందించని ఎస్ఈసీపై అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వైయస్ఆర్సీపీ పోరాటం కొనసాగుతుంది. ఓటు అనే ఆయుధంతో ప్రజలు తమ తీర్పును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ, పల్నాడులో ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చేలా ఎన్నికలు: ఎం. మనోహర్రెడ్డి, వైయస్ఆర్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు
రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో ఏకగ్రీవాల కోసం టీడీపీ నేతలు పోలీసుల సహకారంతో బెదిరింపులు, దాడులు, అక్రమ అరెస్టులు, కేసులకు పాల్పడ్డారు. పోటీ నుంచి తప్పుకోకపోతే గంజాయి కేసులు పెడతామని, రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు. కేసులు లేని వారిని సైతం బైండోవర్ పేరుతో పోలీస్ స్టేషన్లకు పిలిపించి, వైయస్ఆర్సీపీకి మద్దతుగా నిలిస్తే ఇబ్బందులు తప్పవని భయపెడుతున్నారు. గతంలో పులివెందల, ఒంటిమిట్ట ఎన్నికల్లో ఇతర ప్రాంతాల నుంచి గుండాలను తీసుకొచ్చి ఓటర్లను అడ్డుకున్నట్లుగానే, రేపటి పోలింగ్లోనూ తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పులివెందలలోని పోలింగ్ కేంద్రాలను ఆక్రమించే కుట్ర జరుగుతోందన్న సమాచారం మాకు ఉంది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాం. ప్రశాంతమైన ఎన్నికలు, పౌరుల స్వేచ్ఛాయుత ఓటు హక్కు కోసం న్యాయపోరాటం కొనసాగిస్తాం. ప్రజాస్వామ్యవాదులంతా ఈ అరాచకాలను అడ్డుకుని, నిష్పక్షపాత ఎన్నికలకు సహకరించాలని మనోహర్రెడ్డి కోరారు.

150 ఫిర్యాదులిచ్చినా చర్యలు లేవు.. ఓటర్లకు రక్షణ కల్పించాలి:
నలమారు చంద్రశేఖర్రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు
గత 15 రోజులుగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రోజుకు సగటున పది చొప్పున దాదాపు 150 వినతిపత్రాలు సమర్పించాం. అయినా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదు. ఒంగోలు, కర్నూలు తదితర ప్రాంతాల్లో వైయస్ఆర్సీపీ పోలింగ్ ఏజెంట్ల ఫారాలను రిటర్నింగ్ అధికారుల ఎదుటే టీడీపీ గుండాలు చించేస్తున్నా పోలీసులు, అధికారులు చూస్తూ ఉండిపోతున్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకుండా, నిబంధనల ప్రకారం పనిచేసిన సీఐ సుధాకర్రెడ్డిని సస్పెండ్ చేయడం ఏంటి? పోలింగ్కు పోలీసు బందోబస్తును గతంతో పోలిస్తే సగానికి తగ్గించి, ఒక్కో బూత్కు ఇద్దరు పోలీసులనే ఏర్పాటు చేయడం ఆందోళనకరం.